# ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు



ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**



జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం, ఏప్రిల్ 27, 2026 పేజీలు: 6





# విషపు కోరల్లో... మామిడి పండ్లు!



- నిషేధిత రసాయనాలతో పండ్ల రారాజుపై మాఫియా పంజా
- అధిక లాభాల కోసం ప్రజారోగ్యాన్ని పణంగా పెడుతున్న వ్యాపారులు..
- నిషేధిత కార్బైడ్, అధిక ఇథిలిన్ తో రాత్రికి రాత్రే మామిడి పండ్ల పక్వం

సదాశివనగర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) వేసవి వచ్చిందంటే చాలు.. నోరూరించే మామిడి పండ్ల కోసం చిన్నా పెద్దా అని తేడా లేకుండా ఎదురుచూస్తుంటారు. ప్రకృతి ప్రసాదించిన ఈ మధురమైన ఫలం ఇప్పుడు రసాయనాల కోరల్లో చిక్కుకుంది. పండరంగు చూసి మురిసిపోతే.. లోపల దాగి ఉన్న విషం ప్రాణాల ముప్పు తెస్తోంది. సురక్షితం అని



# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి

- వాసవి మాత త్యాగం, అహింసా మార్గం సమాజానికి ఆదర్శం: జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర



## మూన్ ఇండస్ట్రీస్ లైట్ బ్రిక్స్ కంపెనీని ప్రారంభించిన

# నిజామాబాద్ ఎంపీ



# విషపు కోరల్లో...మామిడి పండ్లు!

చెప్పే ఇథిలిన్ వాడకంలోనూ అక్రమాలు అలుముకుంటున్నాయి.అధికారుల పర్యవేక్షణ లోపం సామాన్యుడి పాలిట శాపంగా మారుతోంది.నిషేధిత 'కార్బైడ్'.. మృత్యువుకు షార్ట్‌కట్ !

మామిడి సహజంగా పండటాని కి 10 నుండి 15 రోజుల సమయం పడుతుంది. కానీ, మార్కెట్ డిమాండ్‌ను చేసుకునేందుకు వ్యాపారులు కాల్షియం కార్బైడ్ అనే ప్రమాదకర రసాయనాన్ని ఆశ్రయిస్తున్నారు. అందువలన పండ్ల రంగు ప్రజలను ఆకర్షించే విధంగా పండ్ల బండ్ల ఉంటుంది.

మోసం ఇలా : పచ్చి కాయల మధ్య కార్బైడ్ పొట్లాలు ఉంచితే, అది విడుదల చేసే ఎసిటిలిన్ గ్యాస్ ద్వారా కేవలం 24 గంటల్లోనే కాయ పసుపు రంగులోకి మారుతుంది. పసుపు రంగులోకి మారిన పనులు ప్రజలను ఆకర్షిస్తుంది.

లిగుర్తించడం ఎలా?

బయట చూడటానికి ఆకర్షణీయమైన పసుపు రంగులో ఉన్నా, లోపల మాత్రం గుజ్జు పచ్చిగా, పుల్లగా ఉంటుంది. సహజమైన సువాసన అసలే ఉండదు.

ఆరోగ్యానికి ముప్పు

కార్బైడ్ వినియోగం వల్ల తలనొప్పి, వాంతులు, అలసట చర్మంపై దద్దులు నుంచి మొదలై.. దీర్ఘకాలంలో జ్ఞాపకశక్తి తగ్గడం, నాడీ వ్యవస్థ దెబ్బతినడం మరియు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తుంది.

ఇథిలిన్ ముసుగులో మరో దోపిడీ!

కార్బైడ్ నిషేధం నేపథ్యంలో ప్రభుత్వం 'ఇథిలిన్ రైపెనింగ్ చాంబర్ల'ను ప్రోత్సహించింది. కానీ ఇక్కడే అసలు కథ మారుతోంది.

చాంబర్లలో నిర్ణీత ఉష్ణోగ్రత

ఉష్ణోగ్రత: 18--24డిజ
తేమ: 90--95%
ఇథిలిన్ మోతాదు: 100 పి.పి.యం పాటించాలి.

కానీ నిర్వహణ ఖర్చు తగ్గించుకోవడానికి వ్యాపారులు నాణ్యత లేని కెమికల్స్ వాడటం, అతి తక్కువ సమయంలో పండించేందుకు మోతాదుకు మించి గ్యాస్ నింపడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఫలితంగా 'సురక్షితం' అనుకున్న పండు కూడా విషతుల్యమవుతోంది

లాభాలే పరమావధి.. నిబంధనలు బేఖాతరు !

ప్రభుత్వం సూచించిన శాస్త్రీయ పద్ధతులు ఉన్నప్పటికీ అమలు ఎందుకు కావడం లేదంటే సమాధానం ఒక్కటే.. అతి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందాలనే ఆశ వ్యాపారుల తీరు

ఎథిఫోన్ స్ప్రే: నీటిలో కలిపి పండ్లపై చల్లడం ద్వారా త్వరగా పండుతాయి. అయితే మోతాదు దాటితే ఇది కూడా ప్రమాదకరమే.

సహజ పద్ధతులు: గడ్డి, వేపాకులు, పేపర్లలో ఉంచి పండించడం సురక్షితం. కానీ దీనికి సమయం పట్టడం, పండ్లు దెబ్బతినే అవకాశం ఉండటంతో వ్యాపారులు వీటిని పట్టించుకోవడం లేదు.

అధికారుల నిర్లక్ష్యం.. ఎవరికి లాభం?

పండ్ల మార్కెట్లలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు కేవలం మొక్కుబడి వ్యవహారంగా మారాయన్న విమర్శలు వస్తున్నాయి. నిషేధిత కార్బైడ్ యథేచ్ఛగా మార్కెట్లోకి ఎలా వస్తోంది? రైపెనింగ్ చాంబర్లలో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని చూసే నాథుడెవరు? కేవలం నమూనాలు సేకరించి చేతులు దులుపుకోవడం వల్ల ప్రజారోగ్యం గాలిలో దీపంగా మారుతోంది.



కొనుగోలుదారులకు సూచనలు : వీటిని గమనించండి!

రంగు : పండు మొత్తం ఒకే రంగులో అంటే ముదురు పసుపు రంగుతో మెరిసిపోతుంటే అది కార్బైడ్ అయ్యే అవకాశం ఉంది. సహజంగా పండిన పండు అక్కడక్కడా ఆకుపచ్చ ఛాయలతో ఉంటుంది. ఇలా గుర్తించండి.

పండు స్పర్శ : బయట మెత్తగా ఉండి, నొక్కినప్పుడు లోపల గట్టిగా ఉంటే అది కృత్రిమంగా పండించినట్లు

రుచి: పండు తిన్నప్పుడు నోరు కాలినట్లు అనిపించినా, వింత రుచి తో ఉంటుంది అది ప్రమాదకరం.

ముందు జాగ్రత్త అవసరం :

పండ్లను తినే ముందు కనీసం 10-15 నిమిషాల పాటు ఉప్పు నీటిలో నానబెట్టి, బాగా కడిగి వాడుకోవడం చాలా ఉత్తమం.

మామిడి పండు మన సంస్కృతిలో, వేసవి జ్ఞాపకాల్లో ప్రజలకు ఒక భాగం. కాసుల వేటలో పడి ఆ మధుర ఫలాన్ని 'విష పల గుళిక'గా మార్చడం. క్షమించరాని నేరం. రేపటి తరం ప్రకృతి ఇచ్చే తియ్యందనానికి బదులు, రసాయనాల రోగాలనే రుచి చూడాల్సి వస్తుంది.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి

కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26. (ప్రజాజ్యోతి)

శాంతి, ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: వాసవి మాత జయంతి వేడుకల్లో ఎస్పీ పిలుపు

కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాతవారి చిత్రపటానికి పూలమాల సమర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, వాసవి మాత త్యాగం, అహింసా మార్గం సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఆమె చూపిన సత్యం, న్యాయం, శాంతి మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌహార్దం, నైతిక విలువలను పెంపొందించుకోవడమే వాసవి మాత జయంతి సందేశమని అన్నారు.

అలాగే శాంతి, ధర్మ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సమాజంలో న్యాయం, సౌహార్దం నెలకొల్పడంలో అందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. విలువలు ఉన్న సమాజమే శక్తివంతమైన దేశానికి పునాదని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నర్సింహా రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సంతోష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని మాత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.



# కవిత పాంచజన్యం'కు బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ మద్దతు

ప్రజా జ్యోతి, బాల్కొండ :

కల్వకుంట్ల కవిత నూతన పార్టీ ఆవిర్భావం సందర్భంగా ప్రకటించిన 'పాంచజన్యం' అజెండాపై విద్యా వర్గాల నుంచి ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లోనూ ఉచిత విద్యను అందిస్తామన్న ప్రతిపాదనను నిజామాబాద్ జిల్లా బడ్జెట్ స్కూల్ అసోసియేషన్ ప్రతినిధులు సాదరంగా ఆహ్వానించారు.

?ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో చదువుకునే అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం చిన్న పాఠశాలలకు అండగా ఉంటూ ఈ విధానాన్ని అమలు చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు, పాఠశాలల మనుగడకు భరోసా లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు.కల్వకుంట్ల కవిత గారి విప్లవాత్మక ఆలోచనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అసోసియేషన్ ప్రతినిధులు బడ్జెట్ స్కూల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ షఫీ,జిల్లా అధ్యక్షులు.గిరి, కార్యదర్శి మిసిమి రవీందర్, కోశాధికారి జువ్వి హరీష్, బాల్కొండ మండల సెక్రటరీ భూస రత్నాకర్ తెలిపారు.

# వైభవంగా బ్రహ్మంగారి ఆరాధన దినోత్సవ వేడుకలు



ప్రజా జ్యోతి, బాల్కొండ :

బాల్కొండ మండల కేంద్రంలో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మంగారి చిత్రపటానికి పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సుంకం దినేష్,సంఘ సభ్యులు యుగేందర్,కోటగిరి రమేష్,నరేందర్, సూర్య,ఆనంద్,అంజయ్య,యోగేశ్వర్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# మూన్ ఇండస్ట్రీస్ లైట్ బ్రిక్స్ కంపెనీని ప్రారంభించిన నిజామాబాద్ ఎంపీ

డిచ్ పల్లి ప్రజాజ్యోతి ఏప్రిల్ 26:

డిచ్ పల్లి మండలంలోని నడిపల్లి శివారులో "బ్రిచో ఏసిసి బ్లాక్ మూన్ ఇండస్ట్రీస్" అనే ఇటిక కంపెనీని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు. .ఆయనతోపాటు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్, కులచారి సతీష్, బీజేవైఎం అధ్యక్షుడు సతీష్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూన్ ఇండస్ట్రీస్ యాజమాన్యులు గద్దె భూమన్న, మరియు వారి భాగస్వామ్యం వెంకటరమణ లను ఎంపీ అరవింద్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... నిజామాబాద్ జిల్లాకే తలమానికంగా నిలిచిన డిచ్‌పల్లి మండలానికి పరిశ్రమలు రావడం ఎంతో సంతోషకరమని ఆత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ మూన్ ఇండస్ట్రీస్ యొక్క లైట్ బ్రిక్స్ ఫ్యాక్టరీ ద్వారా తక్కువ ఖర్చుతో, నాణ్యమైన, బలమైన ఇటుకలతో తక్కువ ఖర్చులోనే సాధారణ ప్రజలు సైతం తమ ఇళ్లను నిర్మించుకోవచ్చని పేర్కొన్నారు.డిచ్‌పల్లిలో ఈ ఫ్యాక్టరీ ఏర్పడటం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఇలాంటి పరిశ్రమలు యువతలో నిరుద్యోగ సమస్యను తగ్గించి, వారికి కొత్త దారులు చూపిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణతో పాటు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు.

# ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి సందర్భంగా ఫ్రూట్ బౌల్స్ పంపిణి

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26. (ప్రజాజ్యోతి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగగా గుర్తించడంతో కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 3000 వేల మందికి ఫ్రూట్ బౌల్స్ పంపిణి చేయడం జరిగిందని ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్, ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,యువజన విభాగం అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్ లు తెలియజేశారు. ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త సూచనల మేరకు మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా 3000 మందికి ఫ్రూట్ బౌల్స్ పంపిణీ చేయడం జరిగిందని,అమ్మవారు ప్రపంచానికి తెలియజేసిన అహింసా,సేవా మార్గం, త్యాగనిరతిని వైశ్యులందరూ కలిగి ఉండాలని,ఐక్యంగా ముందుకు వెళ్తే సామాజికంగా రాజకీయంగా



ఆర్థికంగా అభివృద్ధి సాధించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్, నంగునూరి కాశీనాథం,యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కౌడ ప్రవీణ్,ఎర్రం చరణ్ కుమార్,మోటుకూరి అమర్నాథ్, పశుపతి,రాకేష్,సంపత్,శ్యాం సుందర్,అఖిల్, గంగాధర్,సాయి తేజ, అన్వేష్, వెంకటేష్ లు పాల్గొనడం జరిగింది.

# కలెక్టరేట్లో ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26. (ప్రజాజ్యోతి)**
జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష శతమి నాడు వాసవి మాతా జయంతి ఉత్సవాలను రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిన సందర్భంగా వాసవి మాతా జయంతి ఉత్సవం ఆదివారం నాడు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మధుమోహన్ జ్యోతి ప్రజ్వలన గావించి పూలమాల అలంకరించారు. ఈ కార్యక్రమం లో వైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## "శ్రీ కన్యకా పరమేశ్వరి మాత డోలారోహణము"





**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 26**
బిబిపేట మండల కేంద్రంలో గల శ్రీ నగరేశ్వర దేవాలయంలో ప్రతిష్టించబడిన శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి ( మాఘ శుద్ధ దశమి) సందర్భంగా ఉదయం మార్కండేయ మందిరం నుండి ఆర్యవైశ్య సంఘం సభ్యులు దంపతుల సమేతంగా కలిశాలతో బాజా భజంత్రిలతో ఊరేగింపు చేసి, తదుపరి అమ్మ వారికి అభిషేకాలు నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారికి అలంకార సేవ చేయడం జరిగింది. పూజారి శ్రీ మనోజ్ పాండే అర్చకత్వంలో అమ్మవారికి ధూప దీప నైవేద్యం సమర్పించడం జరిగింది. తదుపరి అమ్మవారి జయంతి సందర్భంగా డోలారోహణ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం మహిళలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జయంతి సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు మురికి శ్రీనివాస్ పద్మ వెండి కిరీటాన్ని సమర్పించడం జరిగింది. ఇట్టి దాతలకు ఆర్యవైశ్య సంఘ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది.

# మానవత్వం చాటుకున్న పాతూరి శేష్ కుమార్

**మంచి వైద్యం అందించాలని ఆదేశించిన సర్పంచ్ ధర్మతేజ**





**బాన్సువాడ ఆర్ సి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి**
సమాజంలో ఇంకా మానవత్వం జీవించి ఉందని నిరూపించే ఘటన బీర్కూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఒకప్పుడు సుసంపన్నమైన కుటుంబంలో జన్మించి, నలుగురికి అన్నం పెట్టే స్థాయిలో ఉన్న సవిత అనే మహిళ, జీవితంలో ఎదురైన అనూహ్య పరిస్థితుల కారణంగా నేడు రోడ్లపై అడుక్కునే దుస్థితికి చేరుకుంది. చిన్న వయసులోనే వివాహం జరగడం, అనంతరం కుటుంబ సమస్యలతో భర్తకు దూరమవడం వంటి కారణాల వల్ల ఆమె జీవితం దారితప్పింది. ప్రస్తుతం బీర్కూర్ గ్రామంలో నివసిస్తున్న సవిత, ఎండ తీవ్రతతో పాటు అనారోగ్యానికి గురై రోడ్డుపై ఒక దుకాణం ముందు కుప్పకూలింది. మోషన్స్, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు లోనైంది. ఈ పరిస్థితిని గమనించిన బీర్కూర్ గ్రామానికి చెందిన పాతూరి శేష్ కుమార్, వెంటనే స్పందించి ప్రజా జ్యోతి ప్రతినిధిని సంప్రదించారు. వారి సహకారంతో వెంటనే అంబులెన్స్ ఏర్పాటు చేసి, సవితను బీర్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. విషయం తెలుసుకున్న బీర్కూర్ సర్పంచ్ ధర్మ తేజ, ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఎవరూ పట్టించుకోని పరిస్థితిలో ఉన్న ఒక నిరాధార మహిళకు సహాయం చేయడానికి ముందుకొచ్చిన పాతూరి శేష్ కుమార్ చేసిన సేవను గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. మానవత్వంతో స్పందించిన ఆయన సేవా అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# శంకర్ గౌడ్ బలిదానంతో ఆర్టీసీ కార్మికుల పోరాటానికి విజయం దక్కింది

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26. (ప్రజాజ్యోతి)**
తెలంగాణ ఉద్యమ గడ్డపై మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆర్టీసీ కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై అలుపెరగని పోరాటం చేసిన చైతన్య ఉద్యమకారుడు శంకర్ గౌడ్ బలిదానం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఒక అజేయమైన శక్తినిచ్చింది. సామాన్య కార్మికుడిగా, ఆర్టీసీ కుటుంబాలలో వెలుగులు నింపిన దీపంగా నిలిచిన శంకర్ గౌడ్ ప్రాణత్యాగం వృధా కాలేదు. ఆయన చేసిన ఆత్మబలిదానం పాలకుల గుండెలను కదిలించింది. ఎన్నో రోజులుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమ్మె డిమాండ్లను ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చి, సానుకూలంగా స్పందిస్తూ అంగీకరించడం శంకర్ గౌడ్ త్యాగానికి దక్కిన తొలి విజయం. తెలంగాణ సామాజిక పోరాట చరిత్రలో గౌడుల పాత్ర ఎప్పుడూ పైభాగానే ఉంటుంది. సమాజంలో తలలో నాలుకలాగ ఉండే గౌడ బిడ్డలు అన్యాయంపై ఎదిరించడం, సమాజం కోసం ప్రాణాలను పణంగా పెట్టడం వారి రక్తంలోనే ఉంది. సర్వాయి పాపన్న గౌడ్ అందించిన వీరత్వ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న శంకర్ గౌడ్, తన తోటి కార్మికుల ఉజ్వల భవిష్యత్తు కోసం తన జీవితాన్ని బలిపీఠంపై పెట్టారు. ఆయన మరణం తర్వాత కార్మిక లోకంలో ఉప్పెనలా ఎగిసిన నిరసన జ్వాలలు, ప్రభుత్వ మొండివైఖరిని వీడేలా చేశాయి. సమ్మెలో ఉంచిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం ఒప్పుకోవడం వెనుక శంకర్ గౌడ్ త్యాగఫలం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కార్మికుల చర్చల ద్వారా వచ్చిన విజయం కాదు. ఒక వీరుడి రక్తతర్పణం, నిండు జీవితం బలి ఇవ్వడం ద్వారా సాధించుకున్న హక్కు. అయితే, ఈ విజయం ఆనందాన్ని ఇస్తున్నప్పటికీ, అమరుడు శంకర్ గౌడ్ కుటుంబాన్ని ఆవరించిన శోకం తీరనిది. ఆయన ప్రాణత్యాగం వల్ల కార్మిక లోకమంతా లబ్ధి పొందుతున్న తరుణంలో, ఆ కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్మికుడిపై ఉంది.

శంకర్ గౌడ్ బలిదానాన్ని గౌరవిస్తూ, తోటి కార్మికులందరూ ఒక గొప్ప సంకల్పం తీసుకోవాలి. తమ డిమాండ్ల సాధన కోసం ప్రాణాలర్పించిన ఆ మహనీయుని కుటుంబానికి అండగా నిలవడానికి, ప్రతి కార్మికుడు తన ఒక రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించాలి. ఇది ఆర్థిక సాయంగా కాకుండా, తమ కోసం ప్రాణమిచ్చిన సోదరుడికి ఇచ్చే అత్యున్నతమైన గౌరవంగా భావించాలి. శంకర్ గౌడ్ మరణం ఒక విషాదమే కావచ్చు, కానీ అది ఆర్టీసీ కార్మికుల ఐక్యతకు కొత్త నిర్వచనం చెప్పింది. ఈ పోరాటం ఎంతో మందికి స్ఫూర్తిని రగిలించింది. ప్రభుత్వాలను సైతం మోకరిల్లేలా చేసిన ఈ పోరాట స్ఫూర్తి కలకాలం నిలవాలి. గౌడల వీర చరిత్రలో శంకర్ గౌడ్ పేరు ఒక స్వర్ణాక్షరంగా నిలిచిపోతుంది. ఆయన ఆశయాల బాటలో నడుస్తూ, కార్మిక కుటుంబాల సంక్షేమానికి కట్టుబడి ఉండటమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి. ఆ అమరవీరుడి త్యాగాన్ని స్మరిస్తూ, ఆయన కుటుంబానికి అండగా నిలుద్దాం. ఆర్టీసీ కార్మిక లోకం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఆ పోరాట స్ఫూర్తిని అచిరకాలం గుర్తుపెట్టుకోవాలి.



# పేదింటి పెళ్లికి అండగా నిలిచిన గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్





**గర్గుల్‌లో సేవా స్ఫూర్తికి నూతన దిశ**
**జైతుం కుమార్తె వివాహానికి అండగా నిలిచిన సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్, 20 మంది యువకులు**
**400 మందికి ఘనంగా భోజన ఏర్పాట్లు**
**గ్రామ ఐక్యత, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం**

**కామారెడ్డి రూరల్ 26 ఏప్రిల్ ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో మానవత్వం, సేవా భావం, గ్రామ సమైక్యత ఏ స్థాయిలో ఉన్నాయో చాటిచెప్పే అరుదైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పేద కుటుంబం జైతుం తన కుమార్తె వివాహాన్ని గౌరవప్రదంగా నిర్వహించాలనే ఆకాంక్షతో ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ మరియు యువత ముందుకు వచ్చి ఆ కుటుంబానికి అండగా నిలిచి ఆదర్శంగా నిలిచారు.
జైతుం తన కోరికను గ్రామ సర్పంచ్ దివ్య రవితేజ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ గ్రామ యువతను సమీకరించి సహకారం అందించారు. గ్రామానికి చెందిన దాదాపు 20 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి, వివాహ వేడుకలో పాల్గొనే అతిథుల కోసం సుమారు 400 మందికి భోజన ఏర్పాట్లు చేసి పెళ్లి వేడుకను ఘనంగా నిర్వహించేందుకు తోడ్పడ్డారు. భోజన ఏర్పాట్లు మాత్రమే కాకుండా, వంట సరుకుల సమీకరణ, అతిథుల స్వాగతం, వడ్డింపు, కార్యక్రమ నిర్వహణ తదితర అన్ని అంశాల్లో యువత చురుకుగా పాల్గొని పెళ్లిని తమ ఇంటి వేడుకలా నిర్వహించారు. పేద కుటుంబం ఆర్థిక భారం తగ్గించి, వారి ఆనందంలో భాగస్వామ్యం కావడం గ్రామ ప్రజలను భావోద్వేగానికి గురి చేసింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, "సమాజంలో అవసరమైన చోట అండగా నిలవడం గొప్ప సేవ. పదవులు ప్రజల సేవకే ఉపయోగపడాలి అని గర్గుల్ సర్పంచ్ నిరూపించారు" అని అభినందించారు. యువత సేవా భావనను కొనియాడుతూ, "ఈ తరం యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజానికి మంచి సంకేతం" అని పేర్కొన్నారు.
జైతుం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "మా కష్టసమయంలో మా వెంట నిలిచిన సర్పంచ్ గారికి, గ్రామ యువతకు జీవితాంతం రుణపడి ఉంటాం" అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శోభ, మాజీ సర్పంచ్ నర్సింలు, అశోక్ రెడ్డి, డాక్టర్ గోవర్ధన్, ప్రవీణ్, స్వామి, కిషోర్, భాను, యూనుస్, సంతోష్, అఖిల్, భార్గవ్, దీపక్, లింబరాజు, వేదానంద చారి, సతీష్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.
గ్రామంలో ఈ సేవా కార్యక్రమం విశేష చర్చనీయాంశమై, "పేద కుటుంబం ఆనందంలో భాగస్వామ్యం కావడం నిజమైన సామాజిక బాధ్యత" అని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. గర్గుల్ గ్రామంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ప్రజలు ఆకాంక్షించారు.

# కమ్మర్‌పల్లి 108 సిబ్బందికి కూలర్ పంపిణీ

**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి )ఏప్రిల్ 26 :**

కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న 108 సిబ్బందికి సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్ అండగా నిలిచారు. వేసవి తీవ్రత దృష్ట్యా సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వారికి సొంత ఖర్చులతో ఆదివారం కూలర్‌ను వితరణ చేశారు.
?తమ కార్యాలయంలో ఎండల తాకిడి ఎక్కువగా ఉందని, విధులు ముగించుకుని రాగానే తీవ్ర ఇబ్బంది కలుగుతోందని సిబ్బంది సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన హారిక అశోక్, ఆదివారం 108 కార్యాలయానికి వెళ్లి కూలర్‌ను అందజేశారు.
?ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ ప్రాణదాతలుగా నిలుస్తున్న 108 సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ చిన్న సహాయం వల్ల వారు మరింత ఉత్సాహంతో పనిచేసే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ కోరికను మన్నించి వెంటనే స్పందించినందుకు 108 సిబ్బంది సర్పంచ్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




?ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుభాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సుధాకర్, రవి, భరత్ రెడ్డి, రమేష్‌తో పాటు 108 సిబ్బంది సాగర్, విజయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి చలో పెద్దయెత్తున గోమాత ధూమ్ ధామ్ ర్యాలీ

కోటగిరి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి
కోటగిరి మండల కేంద్రంలో ఓ హిందూ మేలుకో గోమాతను కాపాడుకో. నీ భావి తరాలను ఆదుకో నీ ధర్మాన్ని నిలబెట్టుకో. 27-4-2026, సోమవారం ఉదయం 8:00 గంటలకి శ్రీ విఠలేశ్వర మందిర్ నుండి ఎం.ర్.ఓ. ఆఫీస్ వరకు, హిందూ బంధువులు అంతా కుటుంబ సమేతంగా ఈ పవిత్ర కార్యక్రమం లో పాల్గొనగలరు.. ప్రతీ ఇంటినుండి కనీసం ఒక్కరైనా తప్పనిసరిగా ర్యాలీ లో పాల్గొనవలసిందిగా ప్రార్థన. హిందూ ఐక్యత వర్ధిల్లాలి.. గోమాత ను మనం జాతీయ మాత గా చూడాలి.. కోటగిరి లో పెద్ద ఎత్తున బృందావనం గోశాల నిర్మాణం జరగాలి. కోటగిరి ఆదర్శ గ్రామం గా మారాలి. మనం అంతా ఐక్యమత్యం తో ఉండాలి జై హింద్ జై గో మాతజాగో మాత రక్షణకై ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు.



# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సదాశివనగర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)**

మండలంలోని మోడేగాం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ గౌడేల్లి గంగాధర్. ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిల్లి గంగామణి. వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో హార్వెస్టర్ యజమాని మృతి



**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),ఏప్రిల్ 26( ప్రజాజ్యోతి):**

విద్యుదాఘాతానికి గురై హార్వెస్టర్ యజమాని మృతి చెందిన సంఘటన లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో చోటు చేసుకుంది. లింగంపేట్ ఎస్ఐ దీపక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామానికి చెందిన నీరుడి రవి వ్యవసాయంతో పాటు హార్వెస్టర్ యంత్రాను నిర్వహించేవాడని,లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామంలో వరికోత కోసేందుకు తన హార్వెస్టర్ ను తీసుకెళ్లాడు. శనివారం వరి కోత కోస్తుండగా యంత్రానికి సంబంధించిన బ్లేడ్లు దెబ్బతినడంతో ఆదివారం వాటికి మరమ్మత్తులు చేసేందుకు హార్వెస్టర్ నుంచి తీసి ట్రాక్టర్ లో పెట్టుకొని ప్రధాన రహదారి వద్దగల హోటల్ వద్ద ట్రాక్టర్ విద్యుత్ తీగల కింద నిలిపి ట్రాక్టర్ ట్రాలీ నుంచి బ్లేడ్లను తీస్తున్న క్రమంలో ఏల్ టి లైన్ తీగలు తాకడంతో ప్రమాదవశత్తు విద్యుత్ ఘాతంకు గురై అక్కడికక్కడే కూలి పడిపోవడంతో అప్రమత్తమైన రైతుల రవిని ఆసుపత్రికి తరలిస్తుండగా,మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతుడికి భార్య,ముగ్గురు కుమారులు కలరు. నిరుడి రవి మృతితో కుటుంబం శోకసంద్రంలో మునిగింది. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రం




**సదాశివనగర్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామంలో తండ్రి జ్ఞాపకార్థం కుమారుడు ఏర్పాటుచేసిన చలివేంద్రం. మర్కల్ గ్రామానికి చెందిన కమ్మరి రాజేందర్. పోస్టల్ డిపార్ట్మెంట్ లో మర్కల్ గ్రామంలో పోస్ట్ మ్యాన్ గా విధులు నిర్వహిస్తున్న రాజేందర్. విధి నిర్వహణలో మరణించగా ఆయన కుమారుడు రత్నాకర్ తండ్రి జ్ఞాపకార్థం గత రెండు సంవత్సరాల నుండి చలివేంద్రం ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో నిర్మించిన చలివేంద్రం ప్రజలకు, ప్రయాణికులకు మట్టి కుండలో ఏర్పాటుచేసిన చల్లని నీరు ప్రజలకు దాహాన్ని తీరుస్తుంది. గ్రామంలో ఈయన సేవలు మరవలేము అంటూ పలువురు ఆయనను గుర్తు చేస్తున్నారు. ఆయన జ్ఞాపకార్థం కుమారుడు ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# బైక్‌ల దొంగ అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

## - ఎస్సై అనిల్ కుమార్



**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 26( ప్రజా జ్యోతి)**
కామారెడ్డి మండలం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో చుక్కాపూర్ గ్రామానికి చెందిన బాధితుడు ఇందూరి ఎల్లగౌడ్ స్కూటీ గత రెండు రోజుల క్రితం పోయిందని పోలీసులకు ఫిర్యాదు చేయగా,ఇచ్చిన వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది.
అయితే ఉదయం తులసి ఆయిల్ మిల్ వద్ద పోలీసుల తనిఖీలో అనుమానస్పదంగా కనబడిన వ్యక్తిని విచారించగా తన పేరు మరదన్నపేట మహేష్ గౌడ్ తండ్రి బాలరాజు గౌడ్ (34) వృత్తి కూలి ధర్మారెడ్డి పల్లి గ్రామం గజ్వేల్ మండలం అని తెలిపినాడు. ఇతను గత కొద్దిరోజుల నుండి మద్యానికి బాని సై డబ్బుల కోసం బైకు దొంగతనాలు చేస్తున్నాడు. ఇతడు గతంలో బైక్ మెకానిక్ గా పనిచేయడం వలన బైకు దొంగతనాలను సులువుగా చేస్తున్నాడు.అతని వద్ద నుండి దొంగలించబడిన హోండా యాక్టివా టీజీ 17 ఏ 1786 నంబర్ గల స్కూటీ తో పాటు మూడు రోజుల క్రితం సిరిసిల్లలో దొంగలించబడిన స్ప్లెండర్ ప్లస్ బైక్ నంబర్ ఏపీ 15 క్యూ 3348 ను స్వాధీనం చేసుకొని మహేష్ గౌడ్ ని రిమాండ్ కు తరలించడం జరిగిందని స్థానిక ఎస్సై అనిల్ కుమార్ తెలపడం జరిగింది.

# జోర్దార్‌గా కొనసాగిన శ్రీ నిమిషంభ దేవి జన్మ దిన ఉత్సవాలు





**ప్రజా జ్యోతి,బాల్కొండ :**
'అలకొండ పురి రమ్య నగై:నవబి రావృతా ! తత్రేషా తు మహాదేవి నిమిషాంబా ప్రతి ష్ఠితా : !! (తొమ్మిది ఏత్తైనా నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉన్న అందమైన అల్లకుండ, వల్లకొండ,బాల్కొండ అనే గ్రామంలో మహా శక్తి అయిన శ్రీ నిమిషంబ దేవత పూర్వములోనే ప్రతిష్టించ బడినది) ఆదివారశీ శ్రీ నిమిషంభ దేవి జన్మదిన సందర్భంగా శ్రీ నిమిషంబ దేవి ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, గణపతి, చండి, రుద్ర హోమాలు జరిగాయి. అనంతరం ఆదిలాబాద్, నిజామాబాదు, నిర్మల్, జగిత్యాల, హైదరాబాద్ నుండి మహిళా మణులు హాజరై అమ్మ వారికీ ఒడి బియ్యాలు సమర్పించారు, అనంతరం ఆలయం ద్వారా అన్నదానం కార్యక్రమం జరిగింది.జన్మదిన సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు కానుకలు సమర్పించు కున్నారు.ధనలకొట నర్సయ్య వర్మ - విజయలక్ష్మి, గోత్రం : మైత్రేయ ఋషి
మెట్పల్లి వాస్తవ్యులు ఆర్థిక సహాయం తో అన్నదానం జరిగింది.ఇది ఇలా ఉండగా అన్న దానం మహా దానం,నిత్యం చేస్తే పుణ్యఫలం, అన్నం లేనివారికి, దానం చేయడం మానవ ధర్మం, అని ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం నిత్యం దేవుని సేవించడం ఒకటే అని ఆలయ సేవకులు బి. ఆర్. నర్సింగ్ రావు ఈ సందర్భంగా భక్తులకు వివరించారు.మానవ జన్మ నెత్తి ఎంత సశీపాధించా వనేది కాదని శ్రీ నిమిషంబ దేవికి ఏం చేశావ నేది ముఖ్యమని, అలాగే సమాజం నీకేశీ ఇచ్చిందని కాదు, సమాజా నికి నీవేం చేశావానేది ముఖ్యం మని అయన భక్తులకు వివరిం చారు.


భక్తులకు విజ్ఞప్తి

జూన్ నెల 2026,టోకెన్ నం (76) మొదటి శుక్రవారం నుండి డిసెంబర్ 2026 నెల టోకెన్ నం (82) వరకు ప్రతి నెల మొదటి శుక్రవారాల్లో అన్నదానం చేయాలనుకునే కుటుంబాలు తమ కుటుంబ పేర్లు, గోత్రాలు మరియు కుటుంబ సమూహక గ్రూప్ ఫోటోలతో 9666759297 నంబర్‌కు ఫోన్ చేసి టోకెన్ నంబర్ పొందాలని ఆలయ సేవకులు కోరుచున్నారు.

ఈ క్షేత్రానికి ఏలా చేరుకోవాలి
నిజామాబాద్ జిల్లా బాల్కొండలో కొలువై ఉన్న శ్రీ నామిషంభ దేవి హైదరాబాద్ పట్టణానికి 200 కిలోమీటర్ దూరంలో హైదరా బాద్ - నాగపూర్ జాతీయ రహదారి పై బాల్కొండ ఉంది.అతి సమీ పంలో ఆసియ ఖండం లో నే వెడల్పు అయినా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ 8 కి.మీ. దూరంలో కలదు.పవిత్ర శక్తి పీఠాలలో ఉత్తమ మైన శక్తి స్వరూపిణి అయిన శ్రీ నిమిషంబ దేవి అమ్మ వారిని దర్శించుకుని జీవన ముక్తి పోదాలని అసిసద్దామా ....మరి.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**రెంజల్, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండల కేంద్రం పీఎం శ్రీ పాఠశాల ఆవరణలో 1980 -1981 సంవత్సరాలో చదివిన విద్యార్థిని, విద్యార్థులు నేటి వృద్ధాప్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు. పూర్వ విద్యార్థులు వృద్యాపంలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవాలని దృఢ సంకల్పంతో ఒకరిని ఒకరు కలుసుకొని ఆత్మీయంగా పాఠశాలలో చదివిన తీపి గుర్తులు, చిలిపిచ్చేష్టాలు నెమరు వేసుకొని అలింగణం చేసుకున్నారు. ఉపాధ్యాయులు బోధించిన బోధను అవలంబించుకొని గురువుల ప్రోత్సాహంతో జీవన ఆధారంగా ఒకొక్కరు ఆర్థికంగా స్థిరపడడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విజయనంద రావు, కట్ట ఆంజనేయులు, ప్రసాద్, ఇన్నయ్య, లక్ష్మి కాంత్ మాజీ ప్రధానోపాధ్యాయులు మధు కృష్ణ, అబ్బ గోని లక్ష్మీ నరసయ్య గౌడ్, సిపి సాయిలు, హనుమ గౌడ్, రవీందర్ రెడ్డి, బిక్షపతి, సుధాకర్, ఆంజనేయులు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి);**
నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పేట్ గ్రామానికి చెందిన మెదక్ కిష్టాగౌడ్ కుమార్తె వివాహ మహోత్సవం బంజారా గ్రామంలోని శ్రీవెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు . ఈ వేడుకల్లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ప్రేమ, సౌభాగ్యం, ఆనందాలతో నిండాలని ఆశీర్వదించారు. వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రతాప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, గోపాల్ గ్రామా సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ సబ్ కలెక్టర్ బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది...




**ప్రజా జ్యోతి బోధన్. ఏప్రిల్.26..**
నిజాంబాద్ జిల్లా బోధన్ సబ్ కలెక్టర్ వీధులు నిర్వహిస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మా బదిలి చేశారు. జిహెచ్ఎంసి కమిషనర్ సబ్ కలెక్టర్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 2022. బ్యాచ్ కి చెందిన సంవత్సరం నరపాటు బోధన్ లో విధులు నిర్వహించారు అలాగే బాన్సువాడ పనిచేస్తూ కిరణ్ మై రంగారెడ్డి జిల్లాకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లను బదిలీ చేశారు

## మేడే ను జయప్రదం చేయండి

**సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ పిలుపు.**
కోటగిరి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి.
కోటగిరి మండల కేంద్రంలో శ్రీ నలంద స్కూల్లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే ను జయప్రదం చేయండి అని వాల్ పోస్టులను ఆదివారం విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్నిదేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ మే ఒకటి నా జరగబోయే మేడే ను కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు కోటగిరి మండల కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా ఉదయం 10 గంటలకు ఏఐటీయూసీ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ కార్యకర్తలు సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్ ,గుడాల రాములు, రాజు, సాకలి రాజు, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

